Regd. No. H/NL 15

విడిప్రతి 40 పైసలు

శుక్రవారం 14-2-75

'ఆల్‌విటాల్'

నరముల బలహీనత్వము, రక్తపుష్టి వీర్యశక్తి కలిగించి నూతనతేజస్సు నొసంగును.

220 మి. లీ. రూ 7-00 లు

450 మి. లీ. రూ 13-00 లు

అన్ని మందులషాపులలోను దొరకును. కోరినవారికి కేటలాగు ఉచితం.

వి. యస్. ఫార్మా

రాయాజీవీధి, నెల్లూరు.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 7

పవర్ కెపాసిటర్సు

'పాల్ట్రా'-పెట్రోల్ సీలర్, 'ఆటోమాటిక్' ఆటోమాటిక్ హెడ్‌లైటు డిప్పర్, సిగ్నల్ ఫ్లాషింగ్ ప్రివెంటర్స్, ఎలక్ట్రికల్ వైర్లు వైండింగ్ వైర్లు, మరియు ఇంకా స్వదేశ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్సు మావద్ద కలవు.

పెబర్ ఎలక్ట్రిక్ ప్రై. లి.

కన్సల్టింగ్ ఇంజనీర్స్

జిల్లా కోర్టు ఎదుట - నెల్లూరు-3.

# అసెంబ్లీ ముగిసేలోగా కొత్తమంత్రులు?

## వీరమాచనేని మంత్రిత్వానికి కేంద్రం వైముఖ్యం:

## బీహారు పరిణామంకోసం అసమ్మతీయుల నిరీక్షణ

( మా హైదరాబాదు విలేఖరి )

వయసొచ్చినపిల్ల ఇంట్లో ఉంటే ఇరుగు పొరుగువారు పెళ్ళెప్పుడు అని అడుగుతూనే ఉంటారు. అదేవిధంగా పదవులవిషయంలోకూడ - కొత్తమంత్రుల నియామకం ఎప్పుడు అని అడుగుతూనేవుంటారు.

నిజానికి మరికొందరు మంత్రులను వేసుకుంటానని ముఖ్యమంత్రి చెప్పినదే. కాని ఆ భర్తీ కాని మంత్రి పదవులపై ఆశలు ఎంత మందికో? ప్రతివారు ఆ స్వయంవరదండ తన మెడలోనే పడుతుందనుకొనేవారే.

ఏమయినా యీ బడ్జెట్టు సమావేశాలు పూర్తయేలోగానే కొత్తమంత్రులను వేసుకొనేట్లు చేయాలని కొందరి తహతహ. అవకాశాలు కొద్దిమందికే - బహుశా ఇంకొక నలుగురుకు మాత్రమే అవకాశం ఉండవచ్చు

ఇదివరకునుండి మంత్రిని కావాలనుకొని తహతహలాడుతున్న ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరమాచనేని వెంకటనారాయణకు ఢిల్లీ వైముఖ్యం కారణంగా ఆశలు లేవని తెలుస్తోంది. ఆ కారణంగా ఆయనకు మంత్రివర్గ విస్తరణపట్ల మోజు తగ్గడమే కాక జరగకుండా కొన్నాళ్ళుంటేనే బాగు అనుకుంటున్నారుకూడా! కాలానుగతంగా తనపట్ల కేంద్రనాయకుల వైఖరిలో మార్పు రావచ్చుననేఆశావాది. ఆయనరాజకీయాల్లో ఇష్టాయిష్టాలు మంచులాగ మనిషిదిస్తాయి కరిగిపోతాయికూడా. కాకపోతే తను ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు ఎల్లాగయ్యాడు? పశ్చిమగోదావరిజిల్లానుండి ఎవరిని మంత్రివర్గంలోనికి తీసుకోనంతకాలం ఆయనకు తృప్తే.

మరి రాజకీయచైతన్యం, అధికారంపై మమకారంగల గుంటూరు జిల్లాకు కూడా ప్రాతినిధ్యం ఇంకా ఇవ్వాలి కాని అక్కడ ప్రతివ్యక్తి తనకే రావాలని కోరేవారే అయినారు. ముఖ్యమంత్రి చాకచక్యత విధంగా తేలికచేశారు, క్లిష్ట పరిచారు. అందరికీ సున్నాచుట్టేశారు ఇంతవరకూ. కాని ఎన్నాళ్ళు ఇలాగ ఉంచడం? ఒత్తిడి హెచ్చవటం వల్ల, వేళ క్లిష్టమయింది.

దానితోపాటు ఇంతవరకూ గుంటూరు జిల్లా ప్రాతినిధ్యంమాది, నాయకులంమేము అనుకునేవారిలో యడ్లపాటి వెంకట్రావు, శాసనమండలి సభ్యుడు కోశయ్యకూడా చేరారు. కొత్తమంత్రులను వేసుకోదానికి అధిష్టానవర్గం అంగీకారం మరి మంత్రి పదవులకే ఉన్నాదంటారు. మరి ముఖ్యమంత్రి ఎవరిని వేస్తారు?

అంతేకాక మేకలు కాయకోడానికి చాలా

—కొరకు 11 పేజీ

దేశానికి వెన్నెముక 'రైతు'

రైతుకు వెన్నెముక 'క్వాలిటీ' ఇంజన్లు




- సులువుగా స్టార్ట్ అవుతుంది
- ఆయిల్ పొదుపు.
- రిపేర్లు తక్కువ.
- తక్కువ స్పీడు.
- ఎక్కువకాలం మన్నిక.
- స్పేరుపార్టులు ఎక్కడైనా దొరుకుతాయి
- నిపుణులైన ఇంజనీర్ల పర్యవేక్షణలో తయారయిన

6 హెచ్.పి., 8 హెచ్.పి., 10 హెచ్.పి. ఇంజన్లు

- గుజరాత్ ప్రభుత్వము మరియు విక్టోరియా జూబ్లీ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ బొంబాయి వారిచే 'టెస్ట్' చేసి 'సర్టిఫికేట్' ఇవ్వబడినవి.
- ఆంధ్రప్రదేశ్, గుజరాత్, పంజాబ్, హర్యానా, తమిళనాడు. ప్రభుత్వాలచే అప్రూవు చేయబడిన ఇంజన్లు.
- 'సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా' తదితర బ్యాంకులచే అప్రూవ్ చేయబడినది.

నెల్లూరు, చిత్తూరు మరియు ప్రకాశం జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు

కృష్ణా ఇంజనీరింగు కంపెని

15/18 బృందావనం

నెల్లూరు.

ఫోన్ : 1551

# బాంగ్లా, పాక్ దేశాలకంటే మనమే మేలు!

మన ఉపఖండానికికాంతి ఎన్నటికో? ఇది ఒక్కదేశంగా వుంటే ఓర్వలేనివారు దీనిని ముక్కలు చేయిందారు. ఆ విధంగా ఈ మన ఉపఖండం ఖండములైపోగానే చిమ్మరగిలింది. మూడు వర్యాయాలు భీషణంగా దాని ఫలితాన్ని అనుభవించి నాము. కడకు, మనలోనుంచి చీలిన భాగం రెండు ముక్కలైనది. అంతట, మూడు ముక్కలు బుద్ధితెచ్చుకుని, ఏకమై బలంగా వుండి, వర్ధిల్లి, సమయం వచ్చి నపుడు అటు అమెరికాగాని, ఇటు రష్యా-చైనాలుగాని వేసె సవాళ్ళకు జవాబులివ్వ గల స్థితిలో వుంటవని ఈ మూడుఖండాల ప్రజల హితైషులు ఆశించినారు.

చివరకు జరిగినదేమిటి? మూడుసీమలు మూడు దారులైనవి. సిమ్లా శాంతిసమా వేశంతర్వాత పాకిస్తాన్‌ప్రధాని సామ్యతమమైన మార్గాన్ని అనుసరిస్తాడనుకున్నాం. కాని, అతడు కథను అడ్డంగా తిప్పేస్తున్నాడు. బాంగ్లాదేశ్ ప్రియతమనాయకుడు 'వంగబంధు' ఆదేశానుసారం ఆ సీమ గట్టెక్కి ఆదర్శపూర్వకమైన ప్రగతిని సాధిస్తుందనుకున్నాం. కాని, దుర్మార్గుల గుంపు అధికమై, దారుణపర్యలకు దిగినపుడు, దిక్కుతోచక, రాజ్యాంగాన్ని మడిచిపెట్టి వంగబంధు స్వయంగా నియంతయైనాడు. మనతో ఆయన సంబంధం యథాప్రకారంగా స్నేహంగానే వున్నది. ఇక మనదేశంలో అనుకున్న ప్రగతి లభించకపోగా, నడవడియందు అతి విషమస్థితి దాపురించగా-అంతర్యుద్ధ ప్రస్తావనవరకు పరిస్థితి విషమించినది.

ఐనా మనమే నయం ముగ్గురిలోనూ. ఒక రాజ్యాంగము, మంత్రిమండలుల,

**చుండి జగన్నాథం**

ఇందులో అనేకరకాల, అనేక పార్టీల, ఒక నూత్న ప్రయోగంజేసే మహోద్యమము, అవినీతిపరులను-స్మగ్లర్ల సంరక్షకులను శిక్షించవలెననే ఆందోళనల, ప్రతిపక్షాల హడావిడిని తట్టుకోడానికి కేంద్రప్రభుత్వం చేసే ఆత్మరక్షణయత్నం-ఇవన్నీ మూడు రాజ్యాలలో మన రాజ్యాన్ని ఉత్తమమైన దానినిగా తెలియజేస్తున్నవి.

మనకు తోడైన ముజీబ్ ఉత్తముడైన సర్వాధికారికనక, పాక్ దుస్సాహసం చెల్లనేరదు.

ఈ సమయంలోనే షేక్ అబ్దుల్లా పునః కాశ్మీరులో ముఖ్యుడు కాబోతున్నాడు గనక, పాక్ దుశ్చర్యలకు మరొక గట్టి ఆటంకం ఏర్పడింది.

. . .

ఇటువంటప్పుడు అమెరికా పాక్ సీమకు ఆయుధాల నివ్వడం మనకు వ్యతిరేకచర్యగా మనం పరిగణించక తప్పదు. పూర్వం అమెరికా యిచ్చిన ఆయుధాలనే పాకిస్తాన్ మనమీదకు విసిరింది. ఒకప్పుడు రష్యాసైతం, మనలను-పాక్‌సీమను సమానంగా పరిగణించింది, తాష్కెంట్ ఒప్పందం అనంతరం ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాక్‌సీమను కించిత్తుమాట అనలేక రష్యా మౌనంగా వుండడం, కొంతమేరకు ఆయుధాలను పాక్‌సీమకు ఇవ్వడానికి రష్యా సిద్ధపడడం మన పరిస్థితిని భంగపరచినది.

కడకు, పాక్‌సీమద్వారా, అమెరికా చైనాతో సఖ్యాన్ని కోరగా - పాక్‌సీమ చైనా అండదండలను పొందగా, కను విప్పుకలిగి, బాంగ్లావిమోచన సమయంలో సోవియట్ యూనియన్ మనవైపు మొగ్గినది. కారణం ఏదైతేనేమి, ఆపదలో మనకు అండగా ఆ సమయాన నిల్చిన రష్యా ఉపకారాన్ని మనం మరువము.

అట్లని, మన అంతరంగిక విషయాలలో ఆ రాజ్యం కల్పించుకుంటే సహించము. అట్టి జోక్యానికి సాహసపడే శాశక్తియశక్తి ఏదైనప్పటికీ, ఎంత పెద్దదైనప్పటికీ, ఈ దేశ ప్రజలు సహించరు.

ఐతే, ప్రస్తుతం అమెరికా వైఖరి వలన

—కొరవ 10 పేజీలో

# కాలచిత్రం- 1930, 1975 ఒకటే!

ఒక కాలచిత్రం!

ప్రక్కబొమ్మలో మీకగుపిస్తున్న దొక క్యాలెండర్ అమెరికాలో తుపాకీ తూటాలు తయారుచేసే 'పీటర్స్ కార్ట్రిడ్జ్ కంపెనీ' అనే ప్రముఖ వ్యాపారసంస్థ, ప్రచారం కోసం ప్రచురించిన క్యాలెండరిది. ఏ సంవత్సరానిదో చూశారా? 1930ది. అంతే కాదు, 1975ది కూడా!

1930 జనవరి 1 తేది-క్యాలెండర్‌లో చూడండి-బుధవారం ఇప్పుడు మీగోడ మీది క్యాలెండరు చూడండి (జనవరి కాగితం చింపేసుంటే, మీ డైరీ తిరగవెయ్యండి, కాస్త ఓపిక చేసుకుని) -1975 జనవరి 1 తేది కూడా బుధవారమే! ఈ రోజు 1975 ఫిబ్రవరి 14-శుక్రవారం. పై క్యాలెండర్లో జనవరి తర్వాత ఫిబ్రవరి తేదులు లెక్కవెయ్యండి (మళ్ళీకాస్త ఓపిక కావాలి!)-సరిగ్గా శుక్రవారమే వస్తుంది.

ఎప్పటి 1930, ఎక్కడి 1975? నలభై ఐదేళ్ళతర్వాత కాలం పునరావృతమవు తూందన్నమాట. ప్రభవ, విభవాది తెలుగు సంవత్సరాలు అరవై అయిన తర్వాత, తిరిగి రావడం జరుగుతుంది; కాని ఇంగ్లీషు క్యాలెండర్లో ఈ చక్రభ్రమణం ఇంతదాకా జరగలేదు, ఇకపై జరగనూబోదు.

..." Unborn to-morrow, dead yesterday..." (అత్యంతాలు మనకు అప్రస్తుతం) అన్నాడు ఉమర్ ఖయ్యాం.




"గతము గతంబె, మొన్నటికి గతం గట్టక..." (ఆ తర్వాత మనకనవసరం) అని, అనుకరణ దుస్సాధ్యంగా, భావకే గాక భావానికికూడా తెనుగుదనం నేర్పాడు మన కవికోకిల.

—కొరవ 10వ పేజీలో

వేసవి ఆరంభం! మా షో రూం ప్రారంభం!

పంకాలలో ఉత్తమం

# "కూల్ హోం"

గాలి లేకుంటే భరించలేం. అందుకే అందిస్తాం-

మీకో "కూల్ హోం" పంకా

విచ్చేయండి

## M/s. రాధాకృష్ణా ఎంటర్ ప్రైజస్

ట్రంకురోడ్డు (సుబేదారు పేట రోడ్డు) నెల్లూరు.

మా వద్ద ఇంకనూ

ఫినోలెక్స్ కేబుల్సు, జి. ఇ. సి. బల్బులు, క్రాంప్టన్ తోషిబా ఆనంద్ ట్యూబ్‌లైట్లు, ఆయిల్ ఇంజన్లు, మోటార్లు, అందుకు సరిపడే పంపుసెట్లు, జి. ఐ. మరియు పి. వి. సి. పైపులు, పైపు ఫిట్టింగులు, వైట్ సిమెంటు మరియు కలర్‌సం పెయింట్లు మొదలగు వస్తువులు సరసమైన ధరలకు లభించును.

సౌత్ ఇండియా కార్పొరేషన్ (ఏజన్సీస్) ప్రైవేట్ లిమిటెడ్ వారి అభినందనలతో.

రైతు శ్రేయస్సే - దేశ శ్రేయస్సు ★ ★ ★ అదే మా ధ్యేయం

ఫోను: 332

# BHARAT ENGINEERING CORPORATION

# భారత్ ఇంజనీరింగ్ కార్పొరేషన్

**సుబేదారుపేటరోడ్డు – నెల్లూరు**

డీలర్లు: భారత్ ఆయిల్ ఇంజన్లు, ఎన్. వి. మోటార్లు, పంపులు.

## రైతుసోదరులకు మా విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారిచే అప్రూవ్ కాబడి, గత పదిసంవత్సరములనుండి **భారత్ ఆయిల్ ఇంజనులు** రైతుసోదరులకు సరఫరాచేస్తూ, నిరుపమానమైన సేవకు భారత్ ఇంజన్‌తో సరిసమానమైనదిలేదని నిరూపిస్తున్న మాసంస్థ

**16–2–75** తేది ఆదివారమురోజున నెల్లూరులో జరుగనున్న రైతుమహాసభ సందర్భమున మీకోసం పురమందిరావరణలో

**భారత్ ఇంజన్లు ప్రదర్శన చేయిస్తుంది**

అందుతోడు మా అభిమానములను చూరగొన్న

**N. V. ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్‌వారి పంపులు,**

**N. V. ఎలక్ట్రికల్ యింజనీరింగ్ యిండస్ట్రీస్‌వారి** 3 H.P., 5 H. P. మోనోబ్లాకులు, 7.5 H.P. D.C. మోటార్లు ప్రదర్శించెదము.

ఈ ప్రదర్శనలను **16.2.75** తేది ఉదయం **9.00** గంటలకు

మైనర్ ఇర్రిగేషన్ శాఖామాత్యులు **గౌ॥ శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు** ప్రారంభించెదరు.

ఈసందర్భమున తదితర మంత్రివర్యులు, పురప్రముఖులు పాల్గొనెదరు. ఈ శుభతరుణంలో రైతుసోదరులందరు మా ప్రదర్శనలోని సాంకేతిక పరిజ్ఞానాన్ని తిలకించి, మమ్మానందింపజేయుదురని ప్రార్థిస్తున్నాము.

ఇట్లు మీ శ్రేయోభిలాషి,

**మాజేటి వెంకటసుబ్బారావు,**

భారత్ ఇంజనీరింగ్ కార్పొరేషన్ - నెల్లూరు, భారత్ ఇంజనీరింగ్ కంపెనీ (భారత్ ఆయిల్ ఇంజన్లు తయారుచేయువారు) విజయవాడ

భారత్ ఇంజనీరింగ్ కంపెనీ-మద్రాసు,

---

అభినందనలతో: శ్రీ పుట్టా బలరామరెడ్డి, లక్ష్మి ఇంజనీరింగ్ కంపెనీ-విజయవాడ, మద్రాసు, భారత్ ఇంజనీరింగ్ కంపెనీ, గుంటూరు.

Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P.